పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించిన డీఎస్పీ

గణపురం : పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న డీఎస్పీ సంపత్‌రావు, తహసీల్దార్ మురళీధర్‌రావు

గణపురం, మే 26: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ ఏర్పాట్లను భూపాలపల్లి డీఎస్పీ అవిరినేని సంపత్ రావు ఆదివారం తహసీల్దార్ మురళీధర్ రావుతో కలిసి మండల కేంద్రంలోని రెండు పోలింగ్ కేంద్రాల్లో పరిశీలించారు. సోమవారం ఎన్నికల సందర్భంగా పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలని ఎస్సై మచ్చ సాంబ మూర్తిని ఆదేశించారు. ఎన్నిక సజావుగా జరిగేలా ప్రతిఒక్కరూ సహకరించాలని డీఎస్పీ సంపత్‌రావు అన్నారు.

ఎన్నికలకు సర్వం సిద్ధం..

చిట్యాల : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. సోమవారం ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ జరుగనుంది. మండ లంలో రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా, 1558మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎస్సై శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఏర్పాట్లను తహసీల్దార్ మోయినుద్దీన్, ఎంపీడీవో జయశ్రీ పరిశీలించారు.

మంగపేటలో..

మంగపేట : ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్‌కు మండలంలోని మంగపేట, రాజుపేట పోలింగ్ కేంద్రాల్లో అధికారులు ఏ ర్పాట్లు పూర్తి చేశారు. మంగపేటలో 906, రాజుపేటలో 326 మంది పట్టభద్రులు సోమవారం ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ఆదివారం సాయంత్రం ఎ న్నికల సిబ్బంది సామగ్రితో తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరారు.

మంగపేటకు చేరుకున్న ఎన్నికల సిబ్బంది

చిట్యాల : పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు

భూపాలపల్లి రూరల్: జెండా ఊపి మెటీరియల్‌ను పోలింగ్ కేంద్రాలకు తరలిస్తున్న కలెక్టర్ భవేశ్‌మిశ్రా

భూపాలపల్లి రూరల్: మెటీరియల్‌తో పోలింగ్ కేంద్రాలకు బస్సుల్లో తరలుతున్న అధికారులు, సిబ్బంది

ములుగు రూరల్ : సామగ్రితో పోలింగ్ కేంద్రానికి బస్సుల్లో వెళ్తున్న అధికారులు

పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తి

- నేడు పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్
- ఉదయం 8 గంటలకు ప్రారంభం
- సామగ్రి పంపిణీని పరిశీలించిన కలెక్టర్లు

ములుగు రూరల్ : ఎన్నికల సామగ్రి పంపిణీని పరిశీలిస్తున్న కలెక్టర్ ఇలాత్రిపాఠి

భూపాలపల్లి రూరల్, మే 26: నల్గొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ ప్రక్రియ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భవేశ్‌మిశ్రా తెలిపారు. ఆదివారం కలెక్టరేట్‌లో ఆవరణలో ఏర్పాటు చేసిన పోలింగ్ మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని ఆయన పరిశీలించి విధులపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ సోమవారం జిల్లాలోని 8వేల మంది పురుషులు, 4,535 మంది మహిళా పట్టభద్రులు ఓటుహక్కు వినియోగించుకోనున్నారని తెలిపారు. సిబ్బంది ఐదు వాహనాల్లో పటిష్ట పోలీస్ భద్రత మధ్య పోలింగ్ కేంద్రాలకు తరలించామని పేర్కొన్నారు. పోలింగ్ ప్రక్రియ ఉదయం 8 గంటలకు ప్రారంభమవుతుందని, ఉదయం 7గంటలకు ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్స్ పరిశీలించాలని, సీల్ వేసి పోలింగ్ ప్రారంభిస్తారని తెలిపారు. బరిలో 52మంది అభ్యర్థులు ఉన్నారని, ఒకరికి ఇచ్చిన ప్రాధాన్యత ఓటు నంబర్ తిరిగి అదే నంబర్ మళ్లీ ఇంకొకరికి ఇవ్వొద్దని, అలా చేస్తే ఆ ఓటు చెల్లుబాటు కాదని తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గంలోని 7 మండలాల్లో 16 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్‌కాస్టింగ్, సీసీ కెమెరాలు ద్వారా పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షణ చేయడం జరుగుతుందని, పోలింగ్ ముగిసిన తర్వాత మెటీరియల్ ఐడీవోసీలోని రిసెప్షన్ కేంద్రంలో చెక్ లిస్ట్ ప్రకారం అందించాలని చెప్పారు. ఫారం 16, పీవో డైరీ పక్కాగా రాయాలని, ప్రతి రెండు గంటలకు పోలింగ్ శాతం నమోదుపై సెక్టోరియల్ అధికారులు నివేదిక అందించాలని కలెక్టర్ ఆదేశించారు. సాయంత్రం 4గంటల వరకు జిల్లాలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి నారాయణరావు, డీఆర్డీవో నరేష్, సీపీవో సామ్యూల్, జిల్లా మత్స్యశాఖ అధికారి అవినాష్, ఆర్డీవో మంగీలాల్, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు అబ్బాస్ పాల్గొన్నారు.

విధులను అప్రమత్తంగా నిర్వర్తించాలి

ములుగు కలెక్టర్ ఇలా త్రిపాఠి

ములుగు రూరల్ : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్‌లో సిబ్బంది విధులను అప్రమత్తంగా నిర్వర్తించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్ కోసం 7రూట్ల ద్వారా 17 పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సామగ్రిని ఆదివారం కలెక్టరేట్‌లో అధికారులకు పంపిణీ చేశారు. పరిశీలించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్ క్యాస్టింగ్, సీసీ కెమెరాల ద్వారా ఓటింగ్ ప్రక్రియను ప్రత్యక్షంగా పర్యవేక్షించనున్నట్లు తెలిపారు. ఓటర్లు క్యూలైన్‌లో వేచి ఉండకుండా తక్షణమే ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించాలని అన్నారు. పోలింగ్ ప్రక్రియ ముగిసిన తర్వాత కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన రిసెప్షన్ కేంద్రంలో చెక్‌లిస్ట్ ప్రకారం పోలింగ్ సామగ్రిని అందజేయాలన్నారు. సివిల్ సప్లై మేనేజర్ రాంపతి, కలెక్టరేట్ ఏఓ రాజ్‌కుమార్, తహసీల్దార్లు శివకుమార్, విజయ్‌భాస్కర్, జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్, సెక్టోరల్ జోనల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మొత్తం 10,299మంది ఓటర్లు..

ములుగు జిల్లాలో 17 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా మొత్తం 10,299 మంది పట్టభద్రులు ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ఇందులో 6,587 మంది పురుషులు, 3,712 మంది మహిళలు ఉన్నారు.

డ్యాన్స్ చేస్తున్న ఎస్పీ కిరణ్ ఖరే

సినిమా పాటలకు ఎస్పీ డ్యాన్స్

భూపాలపల్లి రూరల్, మే 26 : జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్‌ఖరే ఆత్మీయ విందులో పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి సినిమా పాటలకు డ్యాన్స్ చేశారు. జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా ముగియడంతో శనివారం రాత్రి భూపాలపల్లి పట్టణంలోని మంజూర్‌నగర్ సింగరేణి ఇల్లందు క్లబ్ హౌస్‌లో పోలీస్ అధికారులు, సిబ్బంది, వారి కుటుంబాలకు ఆత్మీయవిందు ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా ఎస్పీ కిరణ్ ఖరే హాజరయ్యారు. పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి సంతోషంతో డ్యాన్స్ చేశారు.

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఏఎస్పీ మహేశ్ బీ గితే

పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన ఏఎస్పీ

వెంకటాపురం(నూగూరు), మే 26: మండలంలోని అలుబాక పోలింగ్ కేంద్రాన్ని ఏటూరునాగారం ఏఎస్పీ మహేశ్ బీ గితే పరిశీలించారు. సోమవారం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పోలింగ్ ఉన్నందున మావోయిస్టుల కదలికలపై అప్రమత్తంగా ఉండాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. బాంబ్, డాగ్ స్క్వాడ్ బృందాలతో పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. కార్యక్రమంలో సీఐ బండారి కుమార్, ఎస్సై తిరుపతిరావు, సిబ్బంది ఉన్నారు.

చెట్లను ఢీకొట్టిన లారీ

రోడ్డు పక్కన తాటిచెట్టును ఢీకొట్టిన లారీ

గణపురం, మే 26 : లారీ వేగంగా రోడ్డు పక్కనున్న చెట్లను ఢీకొట్టగా అందులోని డ్రైవర్‌కు ప్రమాదం తప్పింది. ఈ ఘటన మండలంలోని పరకాల-భూపాలపల్లి జాతీయ రహదారి 353సీపై కర్కపల్లి వద్ద ఆదివారం తెల్లవారుజామున జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. భూపాలపల్లి నుంచి పరకాల వైపు వెళ్తున్న లారీ వేగంగా చెట్లను ఢీకొట్టింది. ఒక్కసారిగా పెద్ద శబ్దం రావడంతో గ్రామస్తులు ఇళ్లలో నుంచి బయటకు వచ్చి చూశారు. లారీ డ్రైవర్ స్వల్పగాయాలతో బయటపడ్డాడు.

వేధింపులు తాళ లేక వివాహిత ఆత్మహత్య

మహదేవపూర్, మే 26 : వేధింపులు తాళలేక ఓ మహిళ ఆత్మహత్యాయత్నానికి పాల్పడి చికిత్స పొందుతూ మృతి చెందింది. ఎస్సై పవన్‌కుమార్ తెలిపిన కథనం ప్రకారం.. కన్నెపల్లి గ్రామానికి చెందిన తేజస్వినికి బొమ్మాపూర్ గ్రామానికి చెందిన మడక తిరుపతితో 17యేళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఇద్దరు కూమారులు ఉన్నారు. తేజస్వినికి తన తండ్రి కానుకగా ఇచ్చిన భూమి అమ్మి తమ అప్పులు కట్టాలని మామ మడక బాపురెడ్డి గత ఆరేళ్లుగా వేధింపులకు గురి చేస్తున్నాడు. భూమి ఇవ్వనని తేజస్విని తేల్చి చెప్పింది. దీంతో తరుచుగా మామ, ఆడబిడ్డలు, మరిదితో గొడవలు జరిగాయి. శనివారం (25న) భూమి అమ్మాలని తేజస్వినిని మామ బాపురెడ్డి కొట్టాడు. తీవ్ర మనస్తాపానికి గురై అదే రోజు పురుగుల మందు తాగింది. వరంగల్ ఎంజీఎంకు తరలించగా చికిత్స పొందుతూ తేజస్విని శనివారం రాత్రి మృతి చెందింది. మృతురాలి తండ్రి ముల్కల బాపురెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

చంద్రయ్యను అభినందిస్తున్న లారీ ఓనర్లు

లారీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మేకల చంద్రయ్య

భూపాలపల్లి రూరల్, మే 26: జిల్లా లారీ అసోసియేషన్ అధ్యక్షుడిగా మేకల చంద్రయ్యను ఎన్నుకున్నారు. జిల్లా లారీ అసోసియేషన్ ఓటర్లు మొత్తం 390 ఉన్నారు. వారిలో 374మంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. వీటిలో మేకల చంద్రయ్యకు 136 ఓట్లు రావడంతో జిల్లా లారీ అసోసియేషన్ అధ్యక్షుడిగా మేకల చంద్రయ్య గెలుపొందారు. కోశాధికారిగా తిరుపతిరావు, సహాయకార్యదర్శిగా రమేశ్, ఉపాధ్యక్షుడిగా సురేందర్, సెక్రటరీగా అన్వర్‌పాషా, కమిటీ సభ్యులు ఎన్నికయ్యారు.

కాళేశ్వరంలో భక్తుల సందడి

కాళేశ్వరం, మే 26: శ్రీకాళేశ్వర ముక్తీశ్వరస్వామి ఆలయంలో ఆదివారం భక్తుల సందడి నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు తొలుత గోదావరి తీరంలో స్నానాలు చేసి గోదావరి మాతకు, సైకత లింగాలతో ప్రత్యేక పూజలు చేసి గోదావరి మాతకు దీపాలు వదిలారు. ఆలయానికి చేరుకొని కాలసర్ప, శని పూజలు చేశారు. కాళేశ్వర ముక్తీశ్వరస్వామికి ప్రత్యేక అభిషేక పూజలు చేశారు. వివిధ పూజల ద్వారా రూ.3లక్షల ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

గోదావరి తీరంలో భక్తుల రద్దీ

PUBLIC NOTICE
BEFORE THE HONOURABLE COURT OF IIND ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT HANUMAKONDA
O.S. No. 169 of 2023
Between:
S. SRINIVAS REDDY ... Plaintiff
And
1. MOHAMMAD RAZIYUDDIN
2. BALGURI SANJEEVAIAH ... Defendants No's 1&2
To,
Mohammad Raziyuddin, S/o. Vali Mohiyuddin, R/o. H.No. 6-10, Telangana Electrical Shop, C/o. Little Flower School, Located Nearby Gas Agency, Mulugu, R/o. S.R.R. Food Court, Xerox-Internet Centre (Krishna Pan Shop and Cool Drinks, First Floor, Mulugu (Proper)
Sir,
Please take Notice that the Plaintiff by Name S. Srinivas Reddy Here in, has filed Suit in O.S. No. 169/2023 for Recovery of Suit Claim of Rs. 3,00,000/- (Rupees Three Lakhs Only) On the file of IInd Additional Junior Civil Judge Court at Hanumakonda against you, the above named addresses, and the same is posted on 12-06-2024 at 10.30 fore noon for your Appearence, Therefore please appear before the above Designated Honourable Court On 12th June 2024 at 10.30 Sharp, failing which the above suit in O.S. No. 169/2023 will be decided in Accordance with law in your Absence Holding you, the above named addresses liable for all costs and consequences thereof.
By Order of the Court
Sd./- V. SREENIVAS RAO, Advocate,
Cell: 9912271042.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED HOSPITAL STAFF
jobs Apply Now!
★డయాలసిస్ టెక్నీషియన్స్, OT- టెక్నీషియన్స్, ఫార్మసీ బాయ్స్ మరియు GNM నర్సులు అనుభవం గలవారు కావలెను. సంప్ర: గార్డియన్ హాస్పిటల్, ములుగు 'X' రోడ్, వరంగల్. 12 to 2pm.
NTW-0383

HOUSE FOR SALE
★WGL, కొత్తవాడ, లక్ష్మీ గార్డెన్స్ దగ్గర 182 గ.ల.E/F ఇల్లు G.F 1BHK+2BHK, 1st ఫ్లోర్ 2BHK+2BHK, 2nd Floor, 1BHK పార్కింగ్ G.F. కార్ @3 Bikes,1బోర్, WMC వాటర్. సంప్ర|| 9490421153, 9652979107
KMM_11663

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

గుడుంబా పట్టివేత

ముగ్గురిపై కేసు నమోదు

మల్హర్, మే 26 : గుడుంబా తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు కాటారం ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ టీ నరేందర్ తెలిపారు. ఆయన తెలిపిన ప్రకారం.. మహదేవపూర్‌కు చెందిన అట్టెం రాజేందర్ ఆదివారం ఉదయం పెద్దతూండ్ల నుంచి తన బైక్‌పై 16లీటర్ల గుడుంబా తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. పెద్దతూండ్ల గ్రామానికి చెందిన అజ్మీరా సమ్మయ్య దగ్గర గుడుంబా కొనుగోలు చేసినట్లు రాజేందర్ తమ విచారణలో వెల్లడించినట్లు ఆయన తెలిపారు. గుడుంబా తయారీకి కావలసిన ముడి సరుకులు అమ్ముతున్న పెద్దతూండ్ల గ్రామానికి చెందిన రావెల్లి సంతోష్‌తో పాటు రాజేందర్, సమ్మయ్యలపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ టీ నరేందర్ తెలిపారు.

ఏటూరునాగారంలో రెండు పోలింగ్ బూత్‌లు

ఏటూరునాగారం, మే 26: ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికలో భాగంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. గతంలో ఒక్క పోలింగ్ స్టేషన్ మాత్రమే గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసేవారు. ఓటర్ల సంఖ్య పెరగడంతో రెండు పోలింగ్ బూత్‌లు అవసరమయ్యాయి. దీంతో ఈసారి గ్రామ పంచాయతీ నుంచి జడ్పీ హైస్కూల్‌కు మార్చారు. ఇక్కడ ఒక బూత్‌లో 542, మరో బూత్‌లో 579 మంది పట్టభద్రులు ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఏర్పాట్లు చేశారు. ఈమేరకు రెవెన్యూ అధికారులు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆదివారం సాయంత్రం రెండు పోలింగ్ స్టేషన్‌కు అధికారులు, సిబ్బంది చేరుకున్నారు.

మండల ఫర్టిలైజర్ షాపుల డీలర్ల కమిటీ ఎన్నిక

వెంకటాపూర్, మే 26: మండల ఫర్టిలైజర్ షాపుల డీలర్ల కమిటీ అధ్యక్షుడిగా సతీశ్‌కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా భాష బోయిన ఓదెలు, కార్యదర్శిగా రామిడి కరుణాకర్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీగా సీహెచ్ రమేశ్, గౌరవ సభ్యులుగా రేపల సత్యం, అంచూరి రాజు, ఆడెపు మొగిలి, రెడ్డి వెంకటేశ్, వెల్దండ శ్రీనివాస్, తండ నగేశ్‌ను ఎన్నుకున్నారు. నూతన కమిటీకి పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

కేక్ కట్ చేస్తున్న శివకుమార్, డాక్టర్ వినయ్, 108 సిబ్బంది

ఘనంగా నేషనల్ పైలెట్ డే

ములుగు రూరల్, మే 26 : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో నేషనల్ పైలెట్ డే వేడుకలను 108సిబ్బంది ఘనంగా నిర్వహించారు. 108ప్రాజెక్టు ఆఫీసర్ శివకుమార్, దవాఖాన వైద్యుడు వినయ్ హాజరై కేక్ కట్ చేశారు. 108, 102విభాగాల్లో ఉత్తమ పైలెట్‌గా ఎంపికైన సాయిరెడ్డి, మార్కండేయ, అనిల్, కృష్ణ, సారంగం, శంకర్, గోవర్ధన్, రాజేందర్‌కు ఎంఆర్ఐ సంస్థ ఆధ్వర్యంలో 108 జిల్లా మేనేజర్ డోలి చంద్రశేఖర్ ప్రశంసా పత్రాలు అందజేశారు. 108సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.

గోశాల నిర్వహణ వేతనం అందజేత

పూజలు చేస్తున్న నవీన్‌కుమార్ దంపతులు

గణపురం, మే 26 : మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో ఆదివారం భూపాలపల్లి జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కోడూరు నవీన్‌కుమార్ సుమతి దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. గణపేశ్వరునికి, నందీశ్వరునికి పట్టు వస్త్రాలు, పూలమాలలను సమర్పించారు. అదేవిధంగా గోశాల నిర్వహణలో భాగంగా పనివారికి రూ.12వేల వేతనాన్ని అందజేశారు. అనంతరం అర్చకులు నరేశ్ డాక్టర్ దంపతులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

లారీ ఢీకొనడంతో నుజ్జునుజ్జు అయిన బైక్

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

గాయపడిన బత్తుల శంకర్

వెంకటాపూర్, మే 26 : మండలంలోని పాలంపేట-రామంజాపూర్ గ్రామాల మధ్య లారీ బైక్ ఢీకొని ఒకరికి గాయాలైన ఘటన ఆదివారం సాయంత్రం జరిగింది. స్థానికులు తెలిపిన ప్రకారం.. జంగేడుకు చెందిన బత్తుల కుమార్ టూవీలర్‌పై జంగేడు నుంచి బరిగలానిపల్లికి వెళ్తుండగా పాలంపేట వైపు నుంచి గణపురం వైపు వెళ్తున్న లారీ బైక్‌నీ ఢీకొట్టింది. దీంతో కుమార్‌కు గాయాలయ్యాయి. ఎస్సై చల్ల రాజు ఘటన స్థలానికి చేరుకొని తన వాహనంలో కుమార్‌ను ములుగు ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు.

వాహనాన్ని తనిఖీ చేస్తున్న ఎస్సై అశోక్, సిబ్బంది

వాహనాల తనిఖీ

వెంకటాపురం(నూగూరు), మే 26: మండల కేంద్రంలోని నూగూరు శివారులో ఎస్సై అశోక్ ఆధ్వర్యంలో పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. వచ్చి పోయే వాహనాలను ఆపి క్షుణ్ణంగా పరిశీలించారు. పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. సీఆర్పీఎఫ్, సివిల్ సిబ్బంది ఉన్నారు.

బొగ్గులవాగుపై 2వ వంతెన నిర్మించాలి

దెబ్బతిన్న వంతెనను పరిశీలిస్తున్న రవిగౌడ్

ములుగు రూరల్, మే 26: మండలంలోని సర్వాపురం-జగ్గన్నగూడెం మధ్య బొగ్గులవాగుపై 2వ వంతెన నిర్మించాలని సీపీఎం ఏజెన్సీ కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన గ్రామస్తులతో కలిసి వంతెనను పరిశీలించారు. గతంలో కురిసిన వర్షాలకు లోలెవల్ వంతెన దెబ్బతిన్నదని, ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వంతెన పూర్తిగా కొట్టుకుపోయిందని తెలిపారు. అంకన్నగూడెం-సర్వాపురం మధ్య హైలెవల్ వంతెన ఉన్నప్పటికీ జగ్గన్నపేట గ్రామ ప్రజలకు వర్షాకాలంలో జలదిగ్బంధంలో ఉంటున్నారని పేర్కొన్నారు. లోలెవల్ వంతెన స్థానంలో హైలెవల్ వంతెన నిర్మించాలని కోరారు. గతంలో కలెక్టర్ ఫండ్ నుంచి బిల్లు మంజూరైందని పేర్కొన్నారు. జ గ్గన్నపేట నుంచి కొత్త గూడెం మండలం రాం పూర్‌కు రోడ్డు కూడా నిర్మించాలని డి మాండ్ చేశారు. రోడ్డు నిర్మిస్తే ఓటాయి, రాం పూర్‌కు 15కిలోమీటర్ల దూరం ఉంటుందని, ప్రజలకు దూరభారం తగ్గుతుందని తెలిపారు.

ఉత్సాహంగా కొనసాగుతున్న సమ్మర్ క్రీడల క్యాంపు

ఫిట్‌నెస్ సాధనలో క్రీడాకారులు

ఏటూరునాగారం, మే 26 : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ క్రీడా మైదానంలో 15ఏళ్ల బాల, బాలికల వేసవి క్రీడల క్యాంపు ఉత్సాహంగా కొనసాగుతోంది. మే 1వ తేదీన ప్రారంభం కాగా, సుమారు 70మంది ఉదయం, సాయంత్రం శిక్షణలో పాల్గొంటున్నారు. కలెక్టర్, క్రీడల విభాగం అధికారి నేతృత్వంలో క్రీడలను అభివృద్ధి చేయడం, బాలబాలికల్లో ఫిట్‌నెస్ పెంచుతున్నారు. క్రీడాకారులు ఆసక్తిగా పాల్గొంటున్నారు. ఈనెల 31వ తేదీ వరకు క్యాంపు కొనసాగనుంది. క్యాంపు కోచ్ పర్వతాల కుమారస్వామి మాట్లాడుతూ రోజూ క్రీడాకారులకు హ్యాండ్‌బాల్, ఫిట్‌నెస్‌పై ఉచితంగా కోచింగ్ ఇస్తున్నట్లు తెలిపారు. క్యాంపు ముగిసిన తర్వాత క్రీడాకారులకు సర్టిఫికెట్లు అందజేస్తామని చెప్పారు.

ఆలయాల్లో హనుమాన్ భక్తుల పూజలు

హనుమాన్ చాలిసా పారాయణం చేస్తున్న స్వాములు

మంగపేట : పూజల్లో పాల్గొన్న హనుమాన్ భక్తులు

కృష్ణ కాలనీ, మే 26: జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని భక్తాంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ స్వాములు ఆదివారం చాలిసా పారాయణం చేశారు. ఆలయ ప్రధాన అర్చకుడు డింగరి రాధాకృష్ణ హనుమంతుడికి చందనాభిషేకం, తమలపాకులు, జిల్లేడు మాలలతో అలంకరించారు. అనంతరం హనుమాన్ స్వాములు చాలిసా పారాయణం చేశారు. సాయంత్రం జిల్లా కేంద్రంలో హనుమాన్ శోభాయాత్ర నిర్వహించారు. హనుమాన్ గురుస్వాములు సమ్మయ్య, కోటి, గోవిందుల శ్యామ్, ప్రవీణ్, హనుమాన్ స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

మంగపేటలో..

మంగపేట : మండలంలోని కమలాపురం పాతూరులోని హనుమాన్ ఆలయంలో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. చందనం వేసి సంప్రదాయ పూజలు చేశారు. చందుపట్ల మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో స్వాములకు రామాలయంలో భిక్ష ఏర్పాటు చేశారు.

వికసించిన 'మే' పుష్పాలు

కాటారం, మే 26: చూడటానికి ఎర్రని బంతిలా ఆకట్టుకునేలా... ఏడాదిలో మే నెలలో మాత్రమే వికసించే మే పుష్పం ఆదివారం కాటారం మండలంలో పలువుర్ని కనువిందు చేసింది. మండలంలోని రేగులగూడెం, దేవరాంపల్లిలో తుమ్మేటి రాజిరెడ్డి, వేదాంతం గణేశ్‌శర్మ, దావు రాంరెడ్డి ఇంటి ఆవరణలో మే పుష్పం విరబూసింది. ఈ అరుదైన పుష్పంను చూసేందుకు స్థానికులు తరలివచ్చారు.

కాటారం : వికసించిన మే పుష్పాలు

స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం

శంకర్‌కు ఆర్థిక సాయం అందిస్తున్న స్నేహితులు

తాడ్వాయి, మే 26 : మండల కేంద్రానికి చెందిన భూపతి శంకర్ తల్లి ధనలక్ష్మి అనారోగ్యంతో కొన్ని రోజుల క్రితం మృతి చెందింది. నిరుపేద కుటుంబం కావడంతో మండల కేంద్రంలోని ఆశ్రమ పాఠశాల 2000-2001 టెన్త్ బ్యాచ్ విద్యార్థులు తలాకొంత నగదు వేసుకొని ఆదివారం తోటి స్నేహితుడు శంకర్‌కు రూ.20వేలు ఆర్థికసాయం అందించారు. స్నేహితులు చంద్రమణి, శైలజ, సోలం వెంకటేశ్వర్లు, రాంబాబు, పాయం రవి, ప్రతాప్‌సింగ్, రాజు ఉన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

యూనుస్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న లక్ష్మీనర్సింహారావు

మంగపేట, మే 26 : మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు యూనుస్ కుమారుడు ఖరీం ఇటీవల మృతిచెందగా బాధిత కుటుంబాన్ని ఆదివారం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు పరామర్శించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ, జిల్లా నాయకులు కాకులమర్రి ప్రదీప్‌రావు, తాటి కృష్ణ, ఖాజాపాషా, మండల నాయకులు చిట్టిమల్ల సమ్మయ్య, చిలకమర్రి రాజేందర్, రఘు, అయూబ్, అన్వర్, బుట్టో, దంతనపల్లి నరేందర్, రాంబాబు, నాగేశ్, ఎగ్గడి అర్జున్, మండల సోషల్ మీడియా ఇన్‌చార్జి గుడివాడ శ్రీహరి, పూజారి సతీశ్ పాల్గొన్నారు.

ఘనంగా లక్ష్మీనర్సింహస్వామి తెప్పోత్సవం

మంగపేట, మే 26 : మల్లూరు హేమాచల లక్ష్మీనర్సింహస్వామి దేవస్థానంలో స్వామివారి తిరుకల్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం 6 గంటల నుంచి 8గంటల వరకు దేవస్థాన ప్రాంగణంలోని కోనేరులో స్వామివారికి సతీసమేతంగా తెప్పోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆదిలక్ష్మి-చెంచులక్ష్మి సహిత స్వామివారి ఉత్సవ విగ్రహాలకు అభిషేకాలు, పూజలు చేసి నూతన వస్త్రాలతో అలంకరించారు. పల్లకీలో ఆసీనులను జేసి మేళ వాయిద్యాలు, వేద మంత్రోచ్చారణలతో తీసుకువచ్చారు. సంప్రదాయ ప్రకారం కోనేటి నీటిలో తెప్పోత్సవం నిర్వహించారు. ఎద్దు ముక్కు ఆంజనేయస్వామికి అభిషేకం, సంక్షిప్త రామాయణం,శ్రీహయగ్రీవ స్తోత్ర పారాయణ హవనం, దోపోత్సవం నిర్వహించారు. వేడుకల్లో ఇన్‌చార్జి ఈవో మహేశ్, భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయ అర్చకులు అమరవాది మురళీకృష్ణమాచార్యుల బృందం, ఆలయ ప్రధాన అర్చకులు కైంకర్యం రాఘవాచార్యులు, ముక్కామల రాజశేఖర్‌శర్మ, కారంపూడి పవన్‌కుమార్ ఆచార్యులు, ఈశ్వర్‌చందుశర్మ, సీతారాములు, సుధీర్ భక్తులు పాల్గొన్నారు.

తెప్పోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు, ఆలయ సిబ్బంది